# మాలతీ చందూర్ సాహిత్యం విజ్ఞానదాయకం

## – ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ

తేది: 28.12.2016

మాలతీ చందూర్ సాహిత్యం విజ్ఞానదాయం మరియు స్ఫూర్తిదాయకమని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ అన్నారు. బుధవారం ద్రవిడ వర్శిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో 'మాలతీ చందూర్ ధర్మనిధి స్మారకోపన్యాస' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ.. మాలతీ చందూర్ పత్రికల్లో రాసిన ప్రమదావనం, ప్రశ్నలు జవాబులు విశేష ప్రాచుర్యం పొందాయన్నారు. విద్యార్థులు ఈమె రచనలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. కీలకోపన్యాసం చేసిన డా॥ కడియాల రామమోహనరాయ్ మాట్లాడుతూ.. మాలతీ చందూర్ రచనల్లోని మధ్య తరగతి మహిళా జీవితం గురించి, ఆమె నవలలు, కథలు గురించి విశదీకరించారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన 'హృదయనేత్రి' నవలలోని జాతీయోద్యమ అంశాలు గురించి వివరించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆచార్యులు బూదాటి వేంకటేశ్వర్లు మాలతీ చందూర్ విజ్ఞానఖని లాంటి వారని, ప్రశ్నలు జవాబులులో పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పే విషయంలో సాహిత్యాన్ని వాడుకోవడం వారికి సాహిత్యంపై గల అవగాహనకు నిదర్శనమన్నారు. మాలతీ చందూర్ ఆప్తమిత్రులు వై.రామకృష్ణ మాట్లాడుతూ.. మాలతీచందూర్ తన పార్థివ దేహాన్ని చెన్నైలోని శ్రీరామచంద్ర వైద్య కళాశాలకు ఇవ్వడం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. తెలుగు శాఖాధ్యక్షులు డా॥ చిన్నరెడ్డయ్య మాలతీ చందూర్ సాహితీవేత్త బాలాంత్రపు లావణ్య మాలతీ చందూర్ చెప్పిన విషయాలను తన జీవితంలో అనుసరించి చూపించాలన్నారు. డా॥జె.వి.సత్యవాణి 'పాతకెరటాలు' నవలల్లోని స్త్రీ జీవితం గురించి విశదీకరించారు. మాలతీ చందూర్ ట్రస్ట్ వారు ఆమె రచించిన నవలలను విశ్వవిద్యాలయం గ్రంథాలయం కోసం వీసీ ఆచార్య సత్యనారాయణ గారికి అందించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, అకడమిక్ డీన్ ఆచార్య పెంచలయ్య, ఆచార్య నారాయణప్ప, డా॥దొరస్వామి, డా.వేణుగోపాల్‌రెడ్డి, డా.తిరుపతి, డా.అంజయ్య, పరిశోధక విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

*ఫోటో: వీసీకి మాలీచందూర్ రచనలు అందిస్తున్న వై.రామకృష్ణ*

